# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం । 25 జూన్ । 2025


## ఆసిఫాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా గజనంద్



**ఆసిఫాబాద్, జూన్ 24 (నినాదం న్యూస్) :** ఆసిఫాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా గజానంద్ ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 56 మంది మున్సిపల్ శాఖ లో పనిచేస్తున్న గ్రేడ్ 3 వారికి మున్సిపల్ కమిషనర్ గా పదోన్నతులు కల్పిస్తూ బదిలీ చేశారు. అందులో భాగంగా గజానంద్ ను ఆసిఫాబాద్ మున్సిపల్ ఇచ్చారు. బెల్లంపల్లి మున్సిపాలిటీ లో ఆర్‌ఓగా విధులు నిర్వహిస్తున్న భుజంగరావు ఇన్నేళ్లుగా ఆసిఫాబాద్ ఇన్చార్జి మున్సిపల్ కమిషనర్‌గా కొనసాగారు.

## చేవెళ్ల మున్సిపల్ కమిషనర్‌గా వెంకటేశం

### పదోన్నతితో చేవెళ్లకు రాక



**చేవెళ్ల, జూన్ 24 (నినాదం న్యూస్) :** చేవెళ్ల మున్సిపాలిటీ కమిషనర్‌గా నూతనంగా మంగళవారం ఎస్.వెంకటేశం బాధ్యతలు చెప్పటారు. కొంపల్లి మున్సిపాలిటీలో మేనేజర్‌గా పనిచేసి కమిషనర్‌గా ఉద్యోగోన్నతి పొంది చేవెళ్ల మున్సిపల్ కమిషనర్‌గా వచ్చారు. ఇది వరకు ఇక్కడ పని చేసిన కమిషనర్ పూర్ణ చందర్ బదిలీపై వెళ్లారు.

## మాదక ద్రవ్యాల నిర్మూలనపై పోలీస్ కళాజాత

### ఎస్సై చలికంటి నరేష్



**హుజూర్ నగర్, గరిడేపల్లి జూన్ 24 (నినాదం న్యూస్) :** మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా కల్మల్ చెరువు రోడ్డు చౌరస్తా లో ఎస్సై చలికంటి నరేష్ ప్రజలకు డ్రగ్స్ నివారణపై గరిడేపల్లి పోలీసు సిబ్బంది పోలీసు కళాబృందం తో అవగాహన కార్యక్రమం కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై చలికంటి నరేష్ మాట్లాడుతూ మన పిల్లలు మన యువత డ్రగ్స్ కు దూరంగా ఉండేలా చూడాలని ఎవరైనా ఇలాంటి వాటికి అలవాటు పడితే తక్షణం పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని కోరారు. మన గ్రామాలను డ్రగ్స్ రహిత గంజాయి రహిత గ్రామాలుగా మార్చుకోవాలని కోరారు. డ్రగ్స్ వినియోగించడం వల్ల యువశక్తి నిర్వీర్యం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏఎస్ఐ జగన్నాథం, జబర్దస్త్ ఫేమ్ కళాకారుడు కర్తానందం,హెడ్ కానిస్టేబుల్స్ లక్ష్మీ నరసయ్య, అక్బర్, కానిస్టేబుల్ ప్రశాంత్, అవినాష్, కళాబృందం ఇన్చార్జ్ యల్లయ్య సభ్యులు గోపయ్య కృష్ణ ఈశ్వర చారి, గురులింగం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ అందజేత




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 24 (నినాదం న్యూస్) :** జాజిరెడ్డిగూడెం మండలం కోమటిపల్లి గ్రామానికి చెందిన నిఖిల్ జ్ఞాపకార్థం వారి తల్లిదండ్రు లు నున్న యాదగిరి శైలజ మంగళవారం అంగన్వాడి, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బ్యాగులు ,నోట్ బుక్స్ అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సైదులు మాట్లాడుతూ.... దాతలు విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేయడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారంలో ఉన్నది రైతు ప్రభుత్వం

### జిల్లాలో రైతు భరోసా పథకం 95 శాతం పూర్తయింది.

### రైతు భరోసా సంబరాల్లో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ యర్రగర్ల హనుమంతరావు, నల్లమల్ల



**ఖమ్మం, జూన్ 24 (నినాదం న్యూస్) :** రాష్ట్రంలో అధికారంలో ఉన్నది రైతు ప్రభుత్వం అని, వారి సంక్షేమ ప్రభుత్వ లక్ష్యం అని ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు, జిల్లా రైతు నాయకుడు నల్లమల్ల వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం ఖమ్మం నియోజకవర్గంలోని రఘునాథపాలెం, వివి పాలెం, రాంక్య తండా రైతు వేదికలో రైతు భరోసా సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా పథకం కింద రైతులు95 శాతం వారి ఖాతాల్లో జమ అవ్వటం జరిగిందని అన్నారు. మిగిలిన 5 శాతం కూడా త్వరలో రైతు ఖాతాల్లో జమవుతుందని అన్నారు. తొలత హైదరాబాద్ నుంచి గౌరవ ముఖ్యమంత్రి పాల్గొన్నటువంటి రైతు భరోసా సంబరాలను రైతు వేదిక రఘునాథపాలెం నుంచి ప్రజా ప్రతినిధులు, రైతులు ప్రత్యక్షంగా వీక్షిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం అర్బన్ డివిజన్ ఏ డి ఏ కొంగర వెంకటేశ్వరరావు, తాసిల్దార్ రఘునాథపాలెం శ్వేత, మండల వ్యవసాయ అధికారి ఉమామహేశ్వర రెడ్డి, ఖమ్మం డివిజన్ ఆత్మ చైర్మన్ దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు, రైతు సంఘం నాయకులు, రఘునాథపాలెం సొసైటీ చైర్మన్ తాత రఘురాం, మండల రైతు నాయకులు, వివిధ గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొనడం జరిగింది.

## ఓయూ పరిధి పరీక్షలా ఫలితాలు విడుదల

**హైదరాబాద్, జూన్ 24 :** ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ ఎంబీఏ పరీక్షల రివాల్యుయేషన్ ఫలితాలతో పాటు ఎంపీఈడీ నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్, బీసీఏ అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్షా ఫలితాలను విడుదల చేశామన్నారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ లో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

## కౌశిక్ రెడ్డి బెయిల్ పిటిషన్‌పై ముగిసిన విచారణ

**హైదరాబాద్, జూన్ 24 :** క్వారీ యజమానిని బెదిరించిన కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టు విచారణ ముగించింది. వరంగల్ కోర్టు ఇప్పటికే బెయిల్ ఇచ్చినట్లు పిటిషనర్ తరఫు న్యాయవాది రమణారావు కోర్టుకు వివరించారు. సుబేదారీ పోలీస్‌స్టేషన్ లో నమోద్కెన కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలని ఈ నెల 16న కౌశిక్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. 17న విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది. ఆ లోపే 21న కౌశిక్‌రెడ్డిని అరెస్టు చేసిన పోలీసులు.. వరంగల్ జిల్లా కోర్టులో ప్రవేశపెట్టగా.. న్యాయస్థానం రిమాండ్‌ను తిరస్కరించింది. బెయిల్ మంజూరు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో హైకోర్టు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణను ముగించింది.

# కాంగ్రెస్ అంటేనే రైతు పక్షపాత పార్టీ..

### నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ఆదర్శప్రాయం

### జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, పోట్ల, రాయల



**ఖమ్మం, జూన్ 24 (నినాదం న్యూస్) :** కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతు పక్షపాత పార్టీ అని, నేడు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న పథకాలు ఆదర్శనీయమని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ స్పష్టం చేశారు. రైతు భరోసా నిధుల విడుదలకు కృతజ్ఞతగా రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, జిల్లా రైతు కన్వీనర్ నల్లమల వేంకటేశ్వరరావు, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ,జిల్లా, నగర కాంగ్రెస్ అనుబంధ సంఘ అధ్యక్షులు,కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు శ్రేణులతో కలిసి పెద్ద ఎత్తున సంబురాలు నిర్వహించనైనది. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ఈరోజు మన రాష్ట్ర చరిత్రలో లిఖించదగ్గ రోజని ఏ రాష్ట్రంలో లేని విధంగా అన్ని రాష్ట్రాలకు మోడల్ గా మన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అని, రాష్ట్ర వ్యాప్తంగా 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులను విడుదల చేసి, ఇప్పటి వరకు 1కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత మన కాంగ్రెస్ ప్రభుత్వానిదని ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. అదేవిధంగా ఈ సందర్భాన్ని పురస్కరించు కొని కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు ఏఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, శ్రీమతి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు,వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి , టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మరియు మంత్రి వర్గానికి ధన్యవాదాలు తెలుపుతూ పాలాభిషేకం చేసి,మిఠాయిలు పంచి సంబురాలు నిర్వహించనైనది. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా ఐ యన్ టి యు సి, మహిళా కాంగ్రెస్, సేవాదళ్, మైనారిటీ, ఎస్ సి సెల్ అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, బొడ్డు బొందయ్య, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ కుమార్,జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్, కోటేరు నర్సిరెడ్డి, ఆత్మకమిటీ చైర్మన్ దిరిశాల చిన్న వేంకటేశ్వరరావు, మాజీ యంపిటిసి నల్లమోతు లక్ష్మయ్య,నగర ఓబీసీ సెల్, ఐ యన్ టి యు సి, ఎస్ టి, మైనారిటీ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, నరాల నరేష్, దేవత్, శంకర్ నాయక్, షేక్ అబ్బాస్ భేగ్,కార్పొరేటర్లు లకావత్ సైదులు నాయక్, పి ఏ సి ఎస్ చైర్మన్ రావూరి సైదుబాబు, చామకూరి వెంకటనారాయణ, దుద్దుకూరి వేంకటేశ్వరరావు, మందడపు లక్ష్మి మనోహర్,కన్నం ప్రసన్నకృష్ణ, తాతా రఘురాం,వాంకుడోత్ దీపక్ నాయక్,విప్లవ కుమార్ పటేల్, గద్దం వెంకటయ్య,బీరెడ్డి రమేష్, యాసబోయిన శ్రీశైలం,బబ్బూరి నరేంద్ర, కాళంగి కనకరాజు, బోడా శ్రావణ్,జగదీశ్,జాకీర్ హుస్సేన్, యూసఫ్, పర్వత శ్రీనివాస్, కమతం రామకృష్ణ, బండి నాగేశ్వరరావు, రజి భాయ్, జహీర్ భాయ్, వాసీం,మహమూద్, భూక్యా సురేష్ నాయక్,కందుల శ్రీనివాస్,కొలికపొంగు రమేష్, పాషా , గాదర్ బాబు, కలిమెల భద్రం,ఫరీద్ ఖాద్రి, కొత్తపల్లి పుష్ప, కొర్లపాటి అన్నపూర్ణ,దామా స్వరూప,ఊరుకొండ చంద్రిక,చల్లా ప్రతిభారెడ్డి, జ్యోతి, రమాదేవి, ఝాన్సీ, బలుసు లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల వాడకాన్ని అరికడదాం

### విద్యార్థుల బంగారు భవిష్యత్తును కాపాడుదాం : వైరా ఏసీపీ రెహమాన్




**వైరా జూన్ 24 (నినాదం న్యూస్) :** సమాజంలో విచ్చలవిడిగా వాడుతున్న మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ వాడకాన్ని అరికట్టడానికి మనమంతా కృషి చేయాలని వైరా ఏసిపి రహమాన్ కోరారు. మంగళవారం వైరా పట్నంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ శ్రీమతి ఎల్ నవీన జ్యోతి అధ్యక్షతన జరిగిన డ్రగ్స్ వ్యతిరేక అవగాహన సమావేశంలో ముఖ్య అతిథిగా మాట్లాడుతూ. చాలామంది మంచి విద్యార్థులు చెడుసావాసాలు బట్టి తెలిసి తెలియని వయసులో స్నేహితుల ప్రోత్బలంతో గంజాయి, డ్రగ్స్, జరద, పాన్‌పరాగ్ మొదలైన వాటికి అలవాటు పడుతున్నారని, దీనివలన అనారోగ్య సమస్యలు వస్తాయని, క్రమంగా లివర్, గుండె చెడిపోతుందని మానసిక అశాంతి గుర వుతారని, కుటుంబంలో కూడా అనేక రకాల దుష్పరి నామాల సంభవిస్తాయని సమాజంలో అశాంతికి కారణం అవుతాయని, దీని వల్ల సమాజంలో హింస కార్యక్రమాల కారణమవుతా యని తెలిపారు.దీని నరికట్టడానికి తెలంగాణ ప్రభుత్వం, పోలీసు శాఖ ద్వారా అనేక కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. ఎవరైనా మాదక ద్రవ్యాలు సేవిస్తున్నట్టు తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు. 1098 ఫోన్ చేసి సమాచారం అందించవలసిందిగా కోరారు.ఈ సమాచారాన్ని ఎవరికీ తెలియకుండా ఉంచుతామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై పి రామారావు మరియు ఎన్ఎస్ఎస్పిఓ బండిఈశ్వర్,అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎం వెంకట ముత్యం పాడిన పాట విద్యార్థులను ఆలోచింపజేసింది.



## కలెక్టర్‌ని కలిసిన అటవీశాఖ అధికారి

**ఖమ్మం, జూన్ 24 (నినాదం న్యూస్) :** కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని మంగళవారం జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందించారు.

# రైతు పక్షపాతి.. కాంగ్రెస్ ప్రభుత్వం

### రైతు భరోసా సంబురాలలో పాల్గొన్న మేకల మల్లిబాబు యాదవ్, ఎంపీడీవో రవీందర్



**ఖమ్మం, జూన్ 24 (నినాదం న్యూస్) :** రైతులను ఆదుకునేది, రైతాంగ విలువలను కాపాడేది , రైతు కష్ట సుఖాలలో పాలుపంచుకుని నిత్యం రైతుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే నిలుస్తుందని మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు. మంగళవారం నాడు కొండాయి గూడెం రైతు కేంద్రంలో రైతు భరోసా సంబురాలు ఘనంగా జరిగాయి. ఈ సంబు రాలలో పాల్గొన్న మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ కేవలం కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో గానీ రాష్ట్రంలో గాని అధికారంలో ఉన్నప్పుడు మాత్రమే రైతులకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని, రాష్ట్రంలో రైతులకు ఉచిత విద్యుత్, పంటల బీమా పథకం ను కీర్తిశేషులు దివంగత నేత డా: వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం , ప్రారంభించడం జరిగిందని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం లో ఎన్నో అక్రమాలు, అవినీతి జరిగి ధనిక రాష్ట్రమును అప్పులపాలు చేయడం వలన, రాష్ట్రం ఎంత లోటు బడ్జెట్లో ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా రైతు భరోసా పథకమును ప్రవేశపెట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం దిగ్విజయంగా కేవలం 9 రోజులలో పారదర్శకంగా నేరుగా రైతుల ఖాతాలలో నగదు జమ చేసిందని, ఇలాంటి ప్రజా ప్రభుత్వం ఎప్పుడు లేదని అధికారులు సైతం మాట్లాడుకుంటున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు 9 వేల కోట్ల రూపాయలు మంజూరయ్యాయని, దానిలో భాగంగా కామేపల్లి మండలం కు 11986 మంది రైతులకు 18 కోట్ల 15 లక్షల ఎనిమిది వేల మూడువందల తొంభై ఒక్కటి రూపాయలు రైతు భరోసా నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్, ఈ ఓ ఆర్ డి ప్రభాకర్ రెడ్డి, పాటి వెంకటయ్య బానోతు నరసింహ నాయక్, మేకపోతుల మహేష్ శీలం పుల్లయ్య, బాదావత్ నాగరాజు, బావ్ సింగ్ దొడ్డ వేణు, ధరావత్ అనురాధ, శ్రీనివాసరావు శబరి భద్రయ్య, మద్దినేనిరమేష్, వెంకన్న, బండి లక్ష్మీనర్సు, బొమ్మగాని పిచ్చయ్య, ఏఈఓ భాస్కర్ దీపక్, హెచ్ ఓ వేణు మరియు రైతులు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# అవయవ దానాలపై అవగాహన అవసరం

### నేడు ప్రపంచ అవయవదాన మార్పిడి దినోత్సవం




సమకాలీన వైద్యశాస్త్రం సాధించిన అద్భుతమైన ఆవిష్కరణ అవయవ మార్పిడి పద్ధతి. అవయవ మార్పిడి ద్వారా దాతల శరీరం నుంచి సేకరించిన అవయవాలను అవయవ లోపాలతో బాధపడుతున్న రోగులకు అమర్చి, వారికి స్వస్థత కలిగించే విధానం నానాటికీ పురోగతి సాధిస్తున్నది. అవయవ దాతల సంఖ్య కూడా అవసరాలకు తగినంతగా కాకపోయినా, నెమ్మదిగా అధికం అవుతున్నది. అన్ని దానాల కన్నా అవయవ దానం గొప్పదనే నగ్న సత్యాన్ని దాతలు అర్థం చేసుకుంటున్నారు. మానవుడు మృతి చెందాకే శరీరం నుంచి అవయవాలు సేకరిస్తారు కనుక, చనిపోయాక కూడా ఇతరుల జీవితాల్లో వెలుగులు నింపే సదావకాశాన్ని అవయవదానం కల్పిస్తు న్నదన్న వాస్తవం గురించి అవగాహన దాతలకు ఏర్పడుతున్నది. దాతల మరణంతో వారి వారి శరీరాలతో పాటే శరీర అవయవాలు కనుమరుగు కాకుండా, వారి అవయవాలు ఇతరులకు ఉపయోగ పడడంలో, అంతకు మించిన తృప్తి మరొకటి ఉండదు. ఈ పరమ సత్యాన్ని గ్రహించి, ప్రస్తుతం ఎందరో తమ అవయవాలకు దానం చేయడానికి ముందుకొస్తున్నారు. ఈ అవగాహన పెంచేందుకే జూన్ 25న ప్రపంచ అవయవదాన మార్పిడి దినోత్సవం జరుపుకొంటారు. అవయవ మార్పిడితో ఎవ్వరైనా కొత్త జీవితాన్ని తిరిగి పొందే అవకాశం ఉంటుంది. మరణించిన వ్యక్తి జీవితం అక్కడితో ఆగకుండా, మరణించిన వ్యక్తి మరికొంత మందికి ప్రాణమిచ్చి జీవిస్తూనే ఉన్నాడు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తులకు అవయవ దానాలను అమర్చి వారి ప్రాణాలను కాపాడు తున్నారు. అవయవ మార్పిడి వల్ల ఎంతో మంది ప్రాణాలను కాపాడటం సాధ్యం అవుతుంది. కళ్లు, మూత్ర పిండాలు, ఊపిరి తిత్తులు, చర్మం, ఎముక, గుండె కవాటాలు, కార్నియో, సిరలు ఇలా ఎన్నో అవయవ దానాల వల్ల మార్పిడి చేయవచ్చు. బ్రెయిన్‌డెడ్ అయ్యేవారి శరీరాలను వెంటనే దానం చేస్తే ఇతరులకు అమర్చవచ్చు. ఒక్కదాతతో 8 మంది ప్రాణాలను రక్షించవచ్చని వైద్యులు చెబుతు న్నారు. ప్రతి సంవత్సరం 5 లక్షలకు పైగా ప్రజలు వారి ముఖ్య అవయవాల వైఫల్యం కారణంగా మరణిస్తున్నట్లు ఓ నివేదిక తెలుపు తున్నది. కాలేయ వ్యాధి కారణంగా 2లక్షల మంది మరణిస్తున్నారు. గుండె జబ్బుల కారణంగా 50,000 మంది గుండెలు ఆగి పోతున్నాయి. అంతే కాకుండా, 1.5లక్షల మంది కిడ్నీ మార్పిడి కోసం ఎదురు చూస్తున్నారు, కాని వారిలో 5,000 మందికి మాత్రమే దాతల సహకారం లభిస్తున్నది. బతికున్నప్పుడు కూడా కొన్నింటిని దానం చేయొచ్చు..కిడ్నీ, ఎముకమజ్జ, రక్తం, కాలేయంలో కొంత భాగం, ఊపిరి తిత్తుల్లో కొంతభాగం, పాంక్రియాస్ లో కొంతభాగం ఇవ్వొచ్చు. అయితే ఇందులో ఎవరెవరికి ఏవేవీ అమరుతాయో వాటిని మాత్రమే వైద్యలు అమర్చడానికి నిర్ణయిస్తారు. రక్తం గురించి... అది వారి గ్రూపులను బట్టి ఏ వ్యక్తికి సరిపోతుందో వారికే దానం చేస్తారు. ఎముకమజ్జ, కాలేయం, ఊపిరితిత్తులు వంటివి కొన్ని రక్త సంబంధీకులకు చాలా పనికొస్తాయి. సహజ మరణం చెందిన వ్యక్తిలో పనికొచ్చే అవయవాలు..కళ్లు, గుండె వాల్వ్ లు, చర్మం, ఎముకలు, కార్టిలాజ్, నరాలు. అదే బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తిలో పనికొచ్చే అవయవాలు..కిడ్నీలు, కాలేయం, ఊపిరితిత్తులు, పాంక్రియాస్, చిన్నపేగు, స్వరపేటిక, చేతులు, యుటెరస్, అండాలు, కళ్లు, చర్మం, ఎముకలు, కార్టిలాజ్, నరాలు, కాలి వేళ్లు, చేతి వేళ్లు, మధ్య చెవి ఎముకలు.

**అవయవాలు అమర్చేందుకు ఎంత సమయం పడుతుందంటే...**

ఊపిరి తిత్తులు, గుండె 6 గంటలలోపు, మూత్రపిండాలు 48 గంటల లోపు, నేత్రాలు 4 గంటలలోపు, కాలేయం 12 గంటల లోపు, క్లోమం 24 గంటల లోపల సమయం కావాలి. ఆరోగ్యవంతంగా ఉన్న ప్రతి ఒక్కరూ అవయవ దానాలు చేయొచ్చు. వయస్సు, ఆరోగ్యం, జాతితో సంబంధం లేకుండా అందరూ తమను తాము అవయవ కణజాల దాతలుగా భావించవచ్చు. దాతగా ఉండటానికి...వయసు ఏదైనా కొత్తగా పుట్టినవారు, సీనియర్ సిటిజన్లు కూడా అవయవ దాతలు కావచ్చు. అనారోగ్యంతో ఉన్న వ్యక్తి కూడా మరణం తరువాత అవయవాలను లేదా కణ జాలాలను దానం చేయ గలుగుతారు. వైద్యులు అవయవాలను పరిశీలించి, దానం చేయడానికి తగినదా కాదా అని నిర్ణయిస్తారు. స్వచ్ఛంధ సంస్థలు, కొంత మంది అభ్యుదయ వాదులు మాత్రమే అవయవాలను దానం చేసేందుకు ముందుకు వస్తున్నారు. ప్రజల్లో ఇంకా చైతన్యం, అవగాహన పెరగాల్సిన అవసరం ఉంది. అవయవ దానాలు, వాటి మార్పిడిలపై ప్రభుత్వాలు, స్వచ్ఛంధ సంస్థలు ఇంకా అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**– రామ కిష్టయ్య సంగన భట్ల : 9440595494**

## బధిర-అంధులకు దారి దీపం హెలెన్ కెల్లర్!

### (22 - 28 జూన్ వరకు "చెవిటి-అంధుల అవగాహన వారోత్సవాలు" సందర్భంగా)

కొందరు అభాగ్యులు వినికిడి సమస్యలతో పాటు దృష్టి దోషాలను కూడా కలిగిఉంటారు. ఇలాంటి చెవిటి-అంధుల పట్ల పౌర సమాజం సానుకూలంగా స్పందించాలనే అవగాహన కల్పించడానికి ప్రతి ఏట 22 జూన్ నుంచి 28 జూన్ వరకు "చెవిటి-అంధుల అవగాహన వారం (డెఫ్-బ్లైండ్ అవేర్‌సెస్ వీక్)" నిర్వహించుట ఆనవాయితీగా మారింది. ప్రపంచవ్యాప్తంగా 15 మిలియన్లకు పైగా బధిర-అంధులు ఉన్నట్లు అంచనా. ప్రఖ్యాత చెవిటి- అంధురాలు హెలెన్ కెల్లర్ జన్మదినం 27 జూన్ కూడా ఈ వారోత్సవాల్లో రావడం ప్రత్యేకం సందర్భంగా తీసుకోవాలి. చెవిటి-అంధులను అక్కున చేర్చుకోవడం, వారి హక్కుల హననాన్ని వ్యతిరేకించడం, ఆ వర్గాలకు అన్ని అవకాశాలు కల్పించడం, కెల్లర్ రచనలను చదవడం, హెలెన్ జీవితం నుంచి ప్రేరణ పొందడం జరగాలి.

**బహుముఖ ప్రజ్ఞాశాలి చెవిటి-అంధురాలు హెలెన్ కెల్లర్:** బధిర-అంధులకు ప్రేరణగా నిలుస్తున్న హెలెన్ కెల్లర్ ఒక చురుకైన, ఆకర్షణీయమైన వక్త, ప్రఖ్యాత రచయిత, అంగవైకల్య వర్గాల పక్షపాతి, వారి అభ్యున్నతికి జీవితాన్ని అర్పించిన త్యాగశీలి. అత్యంత ప్రభావం కలిగించే ఉపన్యాసాలు, ప్రేరణ నింపే రచనలు, అంగవైకల్యం కలిగిన వర్గాల పక్షాన నిలవడం లాంటి పలు సద్గుణాలు కలిగిన హెలెన్ కెల్లర్ 27 జూన్ 1880న అమెరికాకు చెందిన అలబామాలో జన్మించారు. తన 19వ నెలలోనే వినికిడితో పాటు కంటి చూపును కోల్పోయిన చిన్నారి కెల్లర్ నిరుత్సాహపడకుండా తన జీవిత పోరాటాన్ని కొనసాగించింది. తన గురువు అన్నే సుల్లివన్ సహాయంతో చదువులతో పాటు ఆత్మ-ఆవిష్కరణను కొనసాగించింది. విద్యను కొనసాగిస్తూ బి.ఏ ఆర్ట్స్ డిగ్రీ పొందిన తొలి బధిర-అంధురాలిగా రికార్డు నెలకొల్పింది. పలు ప్రేరణాత్మక పుస్తకాలు రచించిన హెలెన్ కెల్లర్ తన ఆత్మకథను "ది స్టోరీ ఆఫ్ మై లైఫ్" అనే పేరుతో రాయడం, అది బహుళ ప్రచారం పొందడం జరిగింది. చెవిటి-అంధులాలైనప్పటికీ కెల్లర్ దాదాపు 35 దేశాలు తిరిగి తన ప్రసంగాలను కొనసాగించడం, వికలాంగులకు దారి దీపంగా నిలవడం జరిగింది. చేతి వేళ్ల సైగల భాష, పెదవుల కదలికల చేతులతో స్పర్శిస్తూ అర్థం చేసుకోవడం, ఫింగర్-స్పెల్లింగ్ బ్రెయిలీ లిపి లోతులు నేర్చుకొని తన సత్తా చాటుతూ పలు ప్రతిష్ఠాత్మక పురస్కారాలు, గౌరవాలు పొందారు. 30 జూన్ 1925న అంతర్జాతీయ లయన్స్ సంస్థలో పాల్గొని మాట్లా డుతూ అంధుల జీవితాల్లో వెలుగులు నింపాలని, "అంధత్వ నివా రణ భటులు (నైట్స్ ఆఫ్ బ్లైండ్)"గా నిలవాలని కోరారు. కెల్లర్ పుట్టిన రోజు 27 జూన్‌న "హెలెన్ కెల్లర్ డే"గా పాటించడం జరుగుతున్నది. తన గురువు సుల్లివెన్ చనిపోవడంతో ఒంటరితనా న్ని గడిపి హెలెన్ కెల్లర్ 1 జూన్ 1968న తుదిశ్వాస విడిచింది. ఈ వారోత్సవాల్లో పలు వికలాంగుల విజయ గాథలు వినిపించ డం, అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం, ప్రచార మాధ్య మాల్లో ప్రచారం నిర్వహించడం, మూఢ విశ్వాసాలను మట్టు పెట్టడం, అందరినీ కలుపుకొని అభివృద్ధి బాటన నడవడం లాంటివి ఏర్పాటు చేయాలి.

# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం 25 జూన్ 2025



## పైపులైను లీకేజీతో చెరువును తలపిస్తున్న హై స్కూల్ రహదారి

**-అధికారుల నిర్లక్ష్యం పట్టించుకోని పాలకులు...**

**-సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చెల్పూరి రాము**



**జమ్మికుంట, జూన్ 24 (నినాదం న్యూస్):**
ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఉన్న హై స్కూల్ రహదారి పై పైపులైను లీకేజీ తో గుంత ఏర్పడి నీరు నిల్వ ఉండడంతో ఆ రహదారి చెరువును తలపిస్తుందని దానితో పాదచారులకు విద్యార్థులకు ఇబ్బందికరంగా మారిందని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రాము ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం రోజున సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చెల్పూరి రాము మాట్లాడుతూ, రోజురోజుకు అభివృద్ధి చెందే మండలం గా ఉండవలసిన ఇల్లంతకుంట అధికారుల నిర్లక్ష్యంతో చెరువును తలపిస్తున్న హైస్కూలు రహదారి అని అన్నారు. పైపులైను లీకేజీ తో రహదారి పైన గుంత ఏర్పడి అది చెరువును తలపించే విధంగా ఉందని అన్నారు. ప్రజల ఆరోగ్యాలను పట్టించుకోవలసిన అధికారులు గాలికి వదిలేయడంతో ప్రజలు తాగే మంచినీరు లీకేజ్ ల ద్వారా మురుగునీరుగా పైపుల ద్వారా రావడం జరుగుతుందని అన్నారు. మరియు నిత్యం ఈ రహదారి వెంబడి మండల ఉన్నత అధికారులు విద్యార్థిని ,విద్యార్థులు, గ్రామ ప్రజలు రాకపోకలు కొనసాగిస్తున్నారు. గ్రామాల అభివృద్ధి రాష్ట్ర అభివృద్ధి అని ప్రజలు బాగుండాలని పరిసరాల పరిశుభ్రత పాటించాలని గొప్పగా చెప్పే అధికారులకు ఈ రహదారి వెంబడి లీకేజీ కనిపించడం లేదా అని ప్రశ్నించారు. తక్షణమే జిల్లా కలెక్టర్ ,ఉన్నత అధికారులు స్పందించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఈ పైపులను లీకేజీ మరమ్మతులు చేసి రహదారికి మరమ్మతులు చేయాలని అన్నారు. లేనియెడల ప్రజలను కలుపుకొని ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జులై 9న నిర్వహించే దేశవ్యాప్త సమ్మె విజయవంతం చేయండి



**కుత్బుల్లాపూర్, జూన్ 24 (నినాదం న్యూస్):**
జులై 9న జరుగు దేశవ్యాప్త సమ్మెను కార్మికులు, ఉద్యోగులు, కర్షకులు విజయవంతం చేయాలని కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం షాపూర్ నగర్ సిఐటియు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిఐటియు మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు అశోక్, టియుసి ఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ప్రవీణ్, ఏఐటీయూసీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, సిఐటియు జిల్లా నాయకులు లక్ష్మణ్ లు మాట్లాడుతూ పోరాటాలతో రైతు వ్యతిరేక చట్టాలను వెనక్కి పంపిన ఘనత కార్మిక సంఘాలకు దక్కిందన్నారు. మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మికుల జీవితాల్లో చీకటి నింపిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలను అమలు చేస్తుందని విమర్శించారు. పేద ప్రజలు బతకలేని పరిస్థితిలో నెట్టివేయబడిందని గుర్తు చేశారు. మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడులను తీసుకువచ్చి కార్మిక చట్టాలు దేశ ప్రజలు వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. పట్టణ, జిల్లా కేంద్రంలో ప్రజలను చైతన్యవంతం చేస్తున్నామన్నారు. చట్టం ప్రకారం కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా కార్మికులు పొట్ట కొట్టేందుకు బహుళ జాతి కంపెనీలకు కేంద్రం వత్తాసు పలుకుతుందని విమర్శించారు. కార్మిక వర్గాన్ని బానిసలుగా మారుస్తున్న ప్రభుత్వాన్ని మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. నరేంద్ర మోడీ ప్రపంచీకరణ, సరళీకరణ, ప్రైవేటీకరణ పేరుతో ప్రజలను బానిసలుగా చూసే విధానం మారాలని దుయ్యబట్టారు. దేశవ్యాప్తంగా కాంటాక్ట్ విధానం మారాలని బిజెపి పాలనలో ప్రజావ్యతిరేక పాలన సాగుతుందని హెచ్చరించారు. జులై 9న జరుగు దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు, ఉద్యోగులు, కర్షకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్మికులకు ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. జీడిమెట్ల, మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న కార్మికులందరూ ఈ సమ్మెలో పాల్గొని ప్రభుత్వానికి ఒక హెచ్చరిక జారి చేయాలని సూచించారు. పారిశ్రామిక వాడల్లో అన్ని కార్యాలయాల్లో సమ్మె నోటీసులు ఇవ్వాలని తెలిపారు. ఈకార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఇలాకాలో ఇందిరమ్మ ఇండ్ల జాబితా ఎందుకు ప్రకటిస్తలేరు



**మహాదేవపూర్ జూన్ 24, ( నినాదం న్యూస్):**
రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఇలాకాలో ఇందిరమ్మ ఇండ్ల జాబితా ఎందుకు ప్రకటించడం లేదని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం బీజేపీ మండల అధ్యక్షుడు రాంశెట్టి మనోజ్ మంగళవారం ఒక ప్రకటన లో ప్రశ్నించారు.పక్క నియోజకవర్గం లో కేవలం ఎమ్మెల్యే గా ఉన్న వారే వారి నియోజకవర్గల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం శర వేగంగా కొన సాగు తుంటే మంథని నియోజకవర్గం లో శ్రీధర్ బాబు ఐటి మంత్రి గా ఉన్న కూడా కనీసం ఇందిరమ్మ ఇండ్ల ఆమోదం జాబితా రాకపోవడం విడ్డూరంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు.మహాదేవపూర్ మండలానికి 321 ఇందిరమ్మ ఇండ్లు కేటాయించగా అందులో పైలెట్ ప్రాజెక్టు కింద ఎలకేశ్వరం గ్రామం లో 56 ఇండ్లు ఇస్తే ఇప్పటికి అక్కడ కేవలం 30 మందికి మాత్రమే ప్రొసీడింగ్ కాపీలు ఇచ్చారని మరి మిగిలిన ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ఎందుకు జ్యాప్యం చేస్తున్నారో మంత్రి గారు స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు.మహాదేవపూర్ గ్రామానికి 120 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని చెప్తున్నారు కానీ ఎవరికి ఇచ్చారు ఆ జాబితా ఎక్కడుందో చెప్పాలని మంత్రి శ్రీధర్ బాబు తెలుపాలని, మహాదేవపూర్ మండల ప్రజలు అంటే ఇంత చిన్న చూపు చూపడం తగాదాన్నారు.ఇందిరమ్మ ఇండ్ల విషయమైస్థానిక ఎంపీడీఓ ను అడుగగా ఇందిరమ్మ కమిటీ లిస్ట్ ఫైనల్ చేసి మంత్రి కి పంపామని వారి నుండి మాకు ఇంకా ఫైనల్ లిస్ట్ రాలేదు అని చెప్పడం జరిగిందన్నారు, మరి మీరు ఇండ్ల విషయం లో ఎందుకు జాప్యం వహిస్తున్నారో మంత్రి స్పందించాలని రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నందున,ఇండ్ల లిస్ట్ ను ప్రకటించకుండా అపుతున్నారా లేక ఇంకేమైనా కారణాలు ఉన్నాయని ఆయన ప్రశ్నించారు. మహాదేవపూర్ మండలానికి కేటాయించిన 321 ఇండ్లకు గాను పైలట్ ప్రాజెక్ట్ కింద మంజూరు చేసిన 56 ఇండ్లు పోగా మిగిలిన 265 ఇందిరమ్మ ఇండ్ల జాబితా వెంటనే ప్రకటించి అర్హులైన వారికీ ప్రొసీడింగ్ కాపీలు ఇవ్వాలని బీజేపీ మహాదేవపూర్ పక్షాన డిమాండ్ చేస్తున్నామని లేని యెడల అర్హులైన వారితో కలిసి మండల బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ సాగర్ల రవీందర్, లింగంపెల్లి వంశీ, కొక్కు శ్రీనివాస్, దడిగేల వెంకటేష్ లు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై నిరంతరం ఉద్యమించాలి



**జమ్మికుంట, జూన్ 24 (నినాదం న్యూస్):**
స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేసి వాటి పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమించాలని సిపిఎం పార్టీ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం రోజున జమ్మికుంట మండల కమిటీ సమావేశం కామ్రేడ్ జక్కుల రమేష్ యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మిల్కూరి వాసుదేవరెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ,పట్టణ కేంద్రంలో ప్రజలు అనేక రకాల సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. సమస్యలను అధ్యయనం చేసి ఎక్కడికక్కడ నిర్దిష్ట కార్యాచరణతో ఆందోళన, పోరాటాలు నిర్వహించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసేవరకు నిరంతర పోరాటాలు చేయాలన్నారు. భూ సమస్యలు పరిష్కరించా లన్నారు నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించి ఉద్యోగాలు లేని యువతకు నిరుద్యోగ భృతి కేటాయించాలని డిమాండ్ చేశారు.యాసంగి రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులకు పంపిణీ చేయాలన్నారు. అర్హులైన పేదలందరికీ ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లలో రాజకీయ జోక్యం లేకుండా అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలకు రేషన్ కార్డు అనుసంధానం చేస్తున్నారు కాబట్టి రేషన్ కార్డు లేనటువంటి అర్హులకు వెంటనే రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజా అనుకూల నిర్ణయాలను స్వాగతిస్తూనే ప్రజా వ్యతిరేక విధానాలపై జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు ఉధృతం చేస్తామన్నారు.పంటల బీమా పథకాన్ని అమలు చేయాలన్నారు. మహిళలకు నెలకు 2500 రూపాయలు వెంటనే ప్రకటించి అమలు చేయాలన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం లో పెండింగ్లో ఉన్న రెండవ దఫా దళిత బంధు నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటూ కార్పొరేట్లకు అనుకూలంగా చట్టాలు తయారు చేస్తుందన్నారు. 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కూల్ గా గా చేసిందని, కార్మికుల శ్రమను పెట్టుబడుదారులు దోచుకునేందుకు అవకాశం కల్పిస్తుందన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ సామాజిక, ఆర్థిక భద్రతకు విఘాతం కలిగిస్తుందన్నారు. రైతు వ్యతిరేక చట్టాలు తెస్తూ వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టి వేసిందన్నారు. ఎమ్మెస్పీకి చట్టబద్ధత కల్పించకుండా దళారుల దోపిడీకి ఊతమిస్తుందన్నారు. దేశంలో అన్నదాతల ఆత్మహత్యలు పెరిగిపోయాయి అన్నారు. జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీలేని పోరాటం నిర్వహించాలని సిపిఎం శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జమ్మికుంట మండల కార్యదర్శి శీలం అశోక్, మండల కమిటీ సభ్యులు కన్నం సదానందం, వడ్లూరి కిషోర్, దండి గారి సతీష్, చల్ల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమం పట్ల కట్టుబాటుతో కాంగ్రెస్ ప్రభుత్వం



**జిన్నారం, పటాన్ చెరు జూన్ 24 (నినాదం న్యూస్):**
సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండల కేంద్రంలో రైతు భరోసా నిధుల పంపిణీ సందర్భంగా రైతు భరోసా సంబరాలు ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుట్ట నర్సింగ్ రావు ఆధ్వర్యంలో బాణసంచ కాలుస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్లు తినిపించుకున్నారు .ఈ కార్యక్రమానికి పటాన్‌చెరు ఆత్మకమిటీ చైర్మన్ కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, మండల నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...., రాష్ట్ర వ్యాప్తంగా కేవలం 9 రోజుల వ్యవధిలో 9 వేల కోట్ల రూపాయల రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ చేయడం దేశవ్యాప్తంగా గర్వించదగిన విషయం అని పేర్కొన్నారు. గుమ్మడిదల మండలంలో సుమారు 90 శాతం మంది రైతులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందారని తెలిపారు.మిగిలిన వారికీ కూడా త్వరలోనే లబ్ధి పొందేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలిపారు.గతంలో కూడా ఒక్క విడతలోనే రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని గుర్తు చేశారు. రైతులను ఆర్థికంగా బలోపేతం చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రైతు వేదికలో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ గత ప్రభుత్వం రైతులపై చిన్నచూపు చూసిందని, ప్రస్తుతం తమ హయాంలో రైతులకు పెద్దపీట వేస్తూ అంచలంచలుగా అభివృద్ధి చేస్తూ ముందుకు వెళ్తున్నామని, రైతులతో ముఖ్యమంత్రి నిర్వహిస్తున్న వీడియో కాన్ఫరెన్స్ పాల్గొని ముఖ్యమంత్రి ఇచ్చిన సలహాలు సూచనలు వీక్షించారు.ఈ కార్యక్రమంలో మండల మాజీ వైస్ ఎంపీపీ మద్ది వీరారెడ్డి, బొంతపల్లి ఆలయ కమిటీ చైర్మన్ మద్ది,ప్రతాపరెడ్డి, దోమడుగు తాజా మాజీ ఎంపీటీసీ గోవర్ధన్ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బిక్షపతి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు అజార్,మండల ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ గౌడ్, మాజీ రైతు సంఘం అధ్యక్షుడు మోహన్ రెడ్డి, రైతు సహకార సంఘం అధ్యక్షుడు నంద్యాల విష్ణువర్ధన్ రెడ్డి,మండల సీనియర్ నాయకులు తులసిదాస్, జయశంకర్ గౌడ్, పడమటి లక్ష్మారెడ్డి, మైపాల్ రెడ్డి,బిక్షపతి రెడ్డి, కావలి శంకర్ యాదవ్, సురభి కుమార్ గౌడ్ సరెడ్డిగారి జైపాల్ రెడ్డి, ఇప్ప వినోద్,మండల కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, యువజన నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## ప్రజల భాగస్వామ్యంతో వనమహోత్సవం




**మేడ్చల్ మల్కాజ్‌గిరి,జూన్24,(నినాదం న్యూస్):**
ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే.రామ కృష్ణా రావు అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుంచి ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఆన్ లైన్ నుంచి అటవీ పర్యావరణ శాఖ మంత్రి వర్యులు కోండా సురేఖ హాజరయ్యారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. వన మహోత్సవం కార్యక్రమం, ఇందిరమ్మ ఇండ్లు, ఎరువుల లభ్యత, ఆయిల్ పామ్ పంట విస్తరణ, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు, భూ భారతి దరఖాస్తుల పరిష్కారం వంటి పలు అంశాల పై సీఎస్ సుదీర్ఘంగా చర్చించి పలు సూచనలు చేశారు. 2 లక్షల 30 వేల కు పైగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ లక్షకు పైగా ఇండ్ల నిర్మాణ పనులు గ్రౌండ్ అయ్యాయని సిఎస్ అన్నారు. పెద్ద వర్షాలు కురవడానికి ముందే మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్, బేస్మెంట్ స్థాయి వరకు నిర్మాణం జరిగేలా చూడాలని సీఎస్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ఉచితంగా ఇసుక సరఫరా చేస్తూ సీనరేజి చార్జిలను ప్రభుత్వం రద్దు చేసిందని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పెండింగ్ పనులు లబ్ధిదారులు పూర్తి చేసుకునేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని అన్నారు. ప్రస్తుతం ఎంత మేరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం జరిగిందో ఎంబీ రికార్డులను నమోదు చేసి లబ్ధిదారులకు ఇండ్లను కేటాయించాలని, ప్రభుత్వం మిగిలిన పనులు పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తుందని అన్నారు.పిఎం ఆవాస్ యోజన అర్బన్ 2.0 క్రింద మనకు లక్షా 13 వేల ఇండ్లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని, ప్రతి పట్టణం నుంచి కనీసం 500 మంది నిరు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. వన మహోత్సవం కార్యక్రమం క్రింద ఇండ్లకు పంపిణీ చేసే మొక్కల పెంపకం సైతం పరిశీలించాలని, మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సీఎస్ కలెక్టర్ లకు సూచించారు. ప్రతి జిల్లా ప్రత్యేకమైన ప్రణాళికను సిద్ధం చేసుకుని వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించాలని, నాటిన మొక్కల వివరాలను ఎప్పటికప్పుడు జియో కో-ఆర్డినేట్స్ తో ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. ప్రతి జిల్లాలో ఎరువుల లభ్యత స్టాక్ పై రివ్యూ పెట్టాలని అన్నారు. జూలై వరకు అవసరమైన స్టాక్ ప్రస్తుతం అందుబాటులో ఉందని, సెప్టెంబర్ నాటికి అవసరమైన ఎరువుల స్టాక్ ప్రొక్యూర్ చేస్తున్నామని అన్నారు. ఎరువుల స్టాక్ ను ప్రత్యేక అధికారులను నియమించి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు. రిటైల్ విక్రయాలను డిజిటలైజ్ చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. వ్యవసాయ సహకార సంఘాలు, ఎరువుల షాప్ వద్ద ఎక్కడ కొరత రాకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు.లక్షా 25 వేల ఎకరాలలో ఆయిల్ పామ్ పంట సాగు ప్రస్తుత సంవత్సరం విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. రైతులకు లాభసాటి పంట ఆయిల్ పామ్ పట్ల అవగాహన కల్పిస్తూ పంట విస్తరణకు చర్యలు తీసుకోవాలని అన్నారు.వీటిని సాధా బైనామా, ఆర్ఓఆర్ సమస్యలు, పట్టాలో కరెక్షన్స్ వంటి వివిధ సమస్యల పై దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఆగస్టు 15 నాటికి ఈ దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సీఎస్ ఆదేశించారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధులను నియంత్రించేందుకు జిల్లాల్లో పటిష్ట చర్యలు తీసుకోవాలని, కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించి సీజనల్ వ్యాధుల నియంత్రణ పై అవగాహన కల్పన, పర్యవేక్షణ వంటి పలు కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు.

## పరీక్ష తప్పానని విద్యార్థి ఆత్మహత్య



**మహాముత్తారం, జూన్ 24(నినాదం):**
పరీక్షలో పాస్ కాలేదని మనస్థాపం చెందిన ఓ విద్యార్థి గడ్డి మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మహాముత్తారం మండలం కేంద్రంలోని నేతకానిపల్లికి చెందిన మంతెన రంజిత్ (15)అనే విద్యార్థి రెండు రోజుల క్రితం గడ్డి మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మహాముత్తారం పోలీసుల కథనం ప్రకారం గత విద్యాసంవత్సరంలో పదో తరగతి పరీక్షలు రాసిన రంజిత్ డిఫెన్స్‌లో పనిచేయడంపై ఆసక్తి చూపడంతో తండ్రి రాజబాబు కరీంనగర్‌లోని శ్రీ చైతన్య డిఫెన్స్ అకాడమీలో చేర్పించారు. అయితే అకాడమీ నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణత సాధించకపోవడంతో రంజిత్ తీవ్ర మనస్థాపానికి గురై ఈ నెల 23న ఇంట్లో ఉన్న గడ్డి మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి ఒడిగట్టాడు. గమనించిన కుటుంబసభ్యులు భూపాలపల్లి ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించగా అక్కడి నుంచి మెరుగైన వైద్య కోసం వరంగల్ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు దర్యాప్తు అధికారి బి రాజయ్య తెలిపారు.

## సీఎంతో ముఖాముఖిలో పాల్గొన్న రైతులు



**మంగపేట, జూన్ 24 ( నినాదం న్యూస్ ) :** రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమంలో భాగంగా ప్రవేశ పెట్టిన రైతు భరోసా పథకం కింద కేవలం 9 రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా 9,000 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలలో జమ చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని రైతు భరోసా సంబరాలలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంగళవారం నిర్వహించిన రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో మండలంలోని ఆయా రైతు వేదికల వద్ద రైతులు , కాంగ్రే పార్టీ నాయకులు పాల్గొన్నారు. మండలంలోని ఆయ రైతు వేదికల వద్ద నిర్వహించిన సీయంతో ముఖాముఖి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మైల జయరాం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు, మాజీ ఎం.పీ.టీ.సి చౌలం వెంకటేశ్వర్లు, నాయకులు వల్లెపల్లి శివప్రసాద్, టీవీ.హిదయతుల్లా, చాద మల్లయ్య , చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, కర్రి నాగేంద్రబాబు, మురుకుట్ల నరేందర్, తాతినేని హరికృష్ణ , గంగినేని శేషగిరి, కాటబోయిన నరసింహారావు, అన్నాల వెంకన్న, గాదె శ్రావణ్, సున్నం ఆనందం తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా సంబురాలు



**మహాదేవపూర్ జూన్ 24, ( నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతు భరోసా సంబురాలను నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రైతు భరోసా అందించిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులతో ముఖాముఖి కార్యక్రమాన్ని రైతు వేదికలో వీక్షించి ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం మనసంతా తెలిసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడిఏ శ్రీపాల్, మండల వ్యవసాయ శాఖ అధికారి సుప్రజ్యోతి, ఏ ఈ ఓ లు ధర్మేంద్ర, రచన,కాంగ్రెస్ పార్టీ నాయకులు కోట రాజబాపు, కటకం అశోక్, వామన్ రావు, కదార్ల నాగరాజు,సమ్మయ్య లతోపాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## తానంచర్ల ప్రైమరీ స్కూల్‌లో నోట్ బుక్స్ పంపిణీ

**డోర్నకల్/మరిపెడ జూన్ 24(నినాదం న్యూస్):**
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం, తానంచర్ల, గ్రామం లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అంబేద్కర్ పూలే మహాజన సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చింత వెంకన్న, ఆధ్వర్యంలో తానంచర్ల గ్రామంలోని, మండల పరిషత్ ప్రాథమిక ప్రభుత్వ పాఠశాల లో ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి వరకు చదువుతున్న, విద్యార్థిని ,విద్యార్థులకు,మరిపెడ ఎంఈఓ జి. అనితా దేవి, ముఖ్యఅతిథిగా విచ్చేసి నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది.అనంతరం మరిపెడ ఎంఈఓ జి.అనితాదేవి మాట్లాడుతూ, నోట్ బుక్స్ పంపిణీ అనేది విద్యను ప్రోత్సహించడం ఒక గొప్ప సేవా కార్యక్రమమని విద్యార్థిని,విద్యార్థులకు నోట్ బుక్స్ అందించడం ద్వారా వారి విద్యావసరాలను తీర్చడానికి సహాయపడుతుందని, వారికి ఆర్థిక భారాన్ని తగ్గించడం,విద్యార్థిని విద్యార్థులకు చదువును ప్రోత్సహించడం తద్వారా విద్యార్థుల సామర్థ్యాన్ని పెంచడం జరుగుతుందని ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల విద్యార్థినీ విద్యార్థులకు చేయూతనివ్వడం అవుతుందని,ఇలాంటి కార్యక్రమాల ద్వారా వారు మరింత శ్రద్ధగా చదువుకోవడానికి, గొప్ప లక్ష్యాలను సాధించడానికి ప్రేరణనిస్తాయని అన్నారు.ఈ నోట్ బుక్స్ సద్వినియోగం చేసుకొని,విద్యార్థిని, విద్యార్థులందరూ బాగా చదువుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ పూలే మహాజన సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చింత వెంకన్న, అంబేద్కర్ పూలే మహాజన సంఘం,కమిటీ సభ్యులు చింత దిలీప్,వెంకన్న,తానంచర్ల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం,బి,నిర్మల,ఉపాధ్యాయులు, వి,మాలు,ఎం,వెంకట కోటి,ఎం, అరుణమ్మ,పీ,శ్రీదేవి,విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# అద్దె భవనాలు... ఇంకెన్నాళ్లు..!

- ఏ ఒక్క కార్యాలయానికి లేని సొంత భవనం
- ఇబ్బంది పడుతున్న అధికారులు, ప్రజలు

**కోదాడ(అనంతగిరి),జూన్ 24 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం ప్రజలకు అధికారులు చేరువలో ఉండి పరి పాలన సౌలభ్యంగా ఉండాలని ప్రభుత్వం కొత్త మండ లాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. అయిన ఆయాశాఖల కార్యాలయ నిర్వహణ మాత్రం గాల్లోకి వదిలేసిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. నూతన జిల్లాలు ఏర్పడి ఆరేళ్లు కావస్తున్నా ప్రభుత్వ కార్యాలయాలు ఇంకా అద్దె భవనాలు, పాత ప్రభుత్వ భవనాల్లోనే కొనసాగడమే ఇందుకు నిదర్శణం. పాలనా సౌలభ్యం కోసం నూతన మండలాలను ఏర్పాటు చేశామని చెబుతున్న ప్రభుత్వం ఆయాశాఖల కార్యాలయాలకు నూతనభవన నిర్మాణాలు చేపట్టడం లేదు. అద్దె,పాత భవనాల్లోనే పలు కార్యాలయాలు కొనసాగుతున్నాయి. మరి కొన్నింటిని ఇతర శాఖ కార్యాలయాల్లో సర్దుబాటు చేసుకోవాల్సి వస్తోంది. నూతన జిల్లాలో భాగంగా సూర్యాపేట జిల్లాను 2016లో ఏర్పాటు చేశారు. 23మండలాలతో కూడిన నూతనజిల్లా ఆవిష్కృతమైంది. నూతన మండలాలు ఏర్పాటు చేసినప్పటికీ కార్యాలయాలకు భవనాలు లేకపోవడంతో అటు అధికారులు, సిబ్బంది, వివిధ పనుల నిమిత్తం కార్యాలయాలకు వచ్చే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

**నూతన కార్యాలయాల కోసం ప్రజల ఎదురుచూపులు...**

నూతన మండలాల్లో ప్రభుత్వ కార్యాలయాలకు సొంత నూతన నిర్మించకపోవడంతో అద్దె భవ నాల్లోనే కార్యకలాపాలు నిర్వహించబడుతు న్నాయి. నూతన కార్యాలయాల నిర్మాణం కోసం ప్రజలు ఎదురుచూపులు చూస్తున్నారు.కోదాడ నియోజకవర్గంలో ఉమ్మడి కోదాడ మండలంలోని అనంతగిరిని మండల కేంద్రంగా తొమ్మిదేళ్ల కిందట నాటి ప్రభుత్వం ప్రకటించింది. నాడు కోదాడ మండలంలోని 13 గ్రామాలతో పాటు నడిగూడెం మండలంలోని 5 గ్రామాలను కలుపుతూ నూతన మండల కేంద్రంగా ఏర్పాటు చేశారు. అయితే నూతన మండలాల ఏర్పాటుతో ప్రజలకు దూరభారం తగ్గి పాలన దగ్గరవుతుందని భావించారు, కానీ ఆ మండలాల్లో అందుకు తగిన విధంగా వసతులు ఏర్పాటు చేయకపోవడంతో మండల అధికారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

**అన్ని కార్యాలయాలు అద్దె భవనాల్లోనే..**

అనంతగిరి మండలంలో దాదాపు అన్ని కార్యాలయాలు అద్దె భవనాల్లో నే కొనసాగుతున్నాయి. తహసీల్దార్ కార్యాలయం జెడ్పీ ఉన్నత పాఠశాలకు కోసం నిర్మించిన భవనంలో, మండల పరిషత్ కార్యాలయం ఎస్సీ కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేయగా అధికారులు అక్కడి నుంచి విధులు నిర్వ ర్తిస్తున్నారు. ఇక పోలీస్ స్టేషన్, వ్యవసాయ కార్యాలయం. ఐకేపీ వంటి కార్యాలయాన్ని అద్దె ఇళ్లల్లో కొనసాగుతున్నాయి.ఈ కార్యాలయాలన్ని అరకొర వసతులతో ఉండడంతో అటు విధులకు హాజరవు తున్న అధికారులు, సిబ్బందికి ఇటు పలు పనుల నిమిత్తం వచ్చే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మండల పరిషత్, తహసీల్దార్ కార్యాలయాల్లో నిర్వ హించే సమావేశాలకు సరైన స్థలం లేకపోవడంతో దగ్గరలోని రైతు వేదికలో నిర్వహించాల్సిన దుస్థితి నెలకొంది. తహసీల్దార్ కార్యాలయం పాఠశాల భవ నంలో నిర్వహిస్తున్నారు. 50ఏళ్ల కిందట నిర్మించిన పాఠశాల పాత భవనంలో విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నారు. అభవనం పూర్తిగా శిథిలావస్థకు చేరు కొని కూలేందుకు సిద్ధంగా ఉంది. ఆ పాఠశాలలో అనుకొని ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరు వహిస్తారని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు.

**నూతన భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేసినా..**

మండలంలో ప్రధానంగా కావాల్సిన తహసీల్దార్, మండల పరిషత్, పోలీస్ స్టేషన్ల ల నూతన భవన నిర్మాణ పనులకు గత ఏడాది జూలైలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిచేతుల మీదగా శంకుస్థాపన చేశారు. ఆ పనులకు శంకుస్థాపన చేసి ఏడాది కావస్తున్నా నేటికి ప్రారంభం కాలేదు. ఇప్పటికైనా జిల్లా ఉన్నాతాధికారులు, ప్రజాప్రతినిధులు అనంతగిరి మండలంలో ప్రజలకు నిత్యం అవసరమయ్యే ప్రభుత్వ భవనాలను త్వరితగతిన నిర్మించి అందు బాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు.

### నూతన భవనాలు నిర్మించాలి

**- బద్ధం కృష్ణారెడ్డి, శాంతినగర్ మాజీ సర్పంచ్..**



మండల అభివృద్ధిలో భాగంగా మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి ,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి చేస్తున్న కృషి అభినందనీయం. గత ఏడాది నూతన ప్రభుత్వ కార్యాలయాల కోసం మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి శంకుస్థాపన చేసారు .పనులు త్వరగా మొదలు పెట్టాలని మంత్రి చెబుతున్న ఎందుకు అలసత్వం వహిస్తున్నారో అర్థం కావడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పనులను త్వరగా మొదలుపెట్టి నూతన ప్రభుత్వ కార్యాలయాలను ప్రజలకు అందుబాటులోకి తేవాలి..

### త్వరలోనే పనులు ప్రారంభమవుతాయి : అనంతగిరి ఎమ్మార్వో హిమబిందు



అనంతగిరి మండల ప్రజలకు నూతన ప్రభుత్వ కార్యాలయాలు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది. మూడు ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాలకు సంబంధించి ముగ్గులు సైతం పోశారని తెలిపారు. కార్యాలయాలు నిర్మిస్తున్న పరిధిలో 11 కెవి విద్యుత్ తీగలు నిర్మాణం జరుగుతుందని, ఆ పనులు ముగిసిన వెంటనే భవన నిర్మాణ పనులు త్వరితగతిన మొదలుపెట్టాలని సంబంధిత కాంట్రాక్టర్లకు కూడా ఆదేశాలు ఇచ్చాం.



## రైతునేస్తం వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ లింగ్యానాయక్



**కొడంగల్, జూన్ 24 (నినాదం న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన రైతునేస్తం వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ పాల్గొన్నారు.ముఖ్యమంత్రి వివరించిన పలు అంశాలను రైతులు,ప్రభుత్వ అధికారులు స్క్రీన్ పై వీక్షించారు. కొడంగల్ మండలం లోని పర్సాపూర్ గ్రామంలోని రైతువేదిక లో నిర్వహించిన ఈకార్యక్రమంలో తహసీల్దార్ విజయ్ కుమార్, ఎంపిడీఓ ఉష్మశ్రీ, పిఏసిఎస్ ఛైర్మన్ కటకం శివకుమార్, మాజీ సర్పంచ్ అంజాద్,వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## ఇరాన్‌పై అమెరికన్ సామ్రాజ్యవాద దురాక్రమణ దాడిని ఖండించండి



- సీపీఐఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకురాలు ఆవుల మంగతాయి, కేలోతు లక్ష్మణ్

**ఖమ్మం,జూన్ 24(నినాదం న్యూస్):** ఇరాన్ దేశంపై అమెరికన్ సామ్రాజ్యవాదులు చేసిన యుధవదాడిని ప్రపంచ ప్రజలందరూ ముక్తకంఠంతో ఖండించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకురాలు ఆవుల మంగతాయి ప్రజలకు పిలుపునిచ్చారు ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ దాడులకు నిరసనగా ఈరోజు రఘునాథపాలెం మండలం మంచుకొండ సెంటర్లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో అమెరికన్ సామ్రాజ్యవాద దేశ అధ్యక్షుడి దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకురాలు ఆవుల మంగతాయి మాట్లాడుతూ ప్రపంచ మార్కెటు ను జయించటం కోసం అమెరికన్ సామ్రాజ్యవా దులు తమ తొత్తు ప్రభుత్వాలను ఆసరా చేసుకుని మిగతా ప్రపంచ దేశాలపై దాడులకు దిగుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆమె అన్నారు ఆసియా ఖండంలో పట్టు సాధించడం కోసం ఇజ్రాయిల్ పాకిస్తాన్ దక్షిణ కొరియాలను స్థావరాలుగా ఏర్పరచుకొని తనను ఎదిరించిన దేశాలపై యుద్ధాలు చేస్తుంది అని అన్నారు ఒక కుక్కను చంపాలంటే దాని పిచ్చుకగా చేసి ప్రచారం చేయాలనే సామెత ఈ సామెత ఆధారంగా అమెరికా ఇజ్రాయిల్ కలిసి ఇరాన్ వద్ద అనుబాములు ఉన్నాయంటూ గత కొంతకాలంగా గోబెల్ ప్రచారం చేస్తూ ఇప్పుడు దాడులకు దిగారని ఆరోపించారు అమెరికాను సామ్రాజ్యవాదులకు ఇది వెన్నుతో పెట్టిన విద్య అని గతంలో సద్దాం హుస్సేన్ తదితరులు అందర్నీ కూడా ఈ విధంగా ప్రచారం చేసి సంపాలని కుట్రలు చేసింది అనుభవములు ఉంటే యుద్ధాలు చేయాలనుకుంటే మరి ప్రస్తుతం పాకిస్తాన్ దగ్గర 100లకొద్దీ అనుభవములు ఉన్నాయని అమెరికానే చెప్పింది కదా మరి వారి మీద ఎందుకు యుద్ధం చేయటం లేదని ఆమె ప్రశ్నించారు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రఘునాథపాలెం మండల కార్యదర్శి లక్ష్మణ్ మాట్లాడుతూ అమెరికా అగ్రరాజ్యమైన దేశం అమెరికా చిన్న చిన్న దేశాలను విచ్చనకరులుగా చేసి తన చెప్పు చేతుల్లో రాని దేశాలపై బాంబులతో యుద్ధం చేసి బెదిరింపులకు దిగుతా ఉంది చిన్న దేశాలకు ఈ విధంగా బెదిరిస్తుంది మరి ముఖ్యంగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఏది అనుకుంటాడో ఆ దేశం మీద దండయాత్ర చేయాలంటే ఆ దేశాన్ని నాశనం చేసేదాకా తన పంతం ఎక్కించుకుంటాడు ఈ రకమైన దాడులను ప్రజాస్వామికవాదులు ప్రజలు ముక్తకంఠంతో ఖండించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు మేఘ రామనాథం కేలోత్ పాపారావు జరపల దేవల మండల నాయకులు కురా కుల నరసయ్య పుప్పాల రామారావు పోట్లపల్లి కృష్ణ మలోత్ బాలు భూక్య శంకర్ ఇస్లావత్ స్వాతి ఆడెపు సత్యం పి వై ఎల్ జిల్లా అధ్యక్షుడు జాటోత్ ప్రేమ్ సింగ్ పి వై ఎల్ ఖమ్మం డివిజన్ అధ్యక్షుడు ఇస్లావత్ రమేష్ చలమల లక్ష్మీనారాయణ ధరావత్ ధర్మ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## మాదక ద్రవ్యాల(డ్రగ్స్)పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



**హుజూర్ నగర్,గరిడేపల్లి జూన్ 24 ( నినాదం న్యూస్) :** గరిడేపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఈరోజు విద్యార్థులకు డ్రగ్స్ వలన వచ్చే దుష్పరి మాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ వి నరేష్ మాట్లాడుతూ డ్రగ్స్ తీసుకోవడం వల్ల ఏకాగ్రత ,జ్ఞాపకశక్తి, కోల్పోవడం అనారోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయన్నారు..ముఖ్యంగా యువత గంజాయి ,పాన్ మసాలా ,గుట్కా , డ్రగ్స్ తీసుకోవడం వలన అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. ప్రస్తుతం తీసుకున్నప్పుడు వారు తాత్కాలికమైన శక్తి వచ్చినప్పటికీ తదుపరి ఆ మత్తు వదిలిన తర్వాత వారికి అనేక రకమైన సమస్యలు చుట్టుముడతాయన్నారు నీరసం ,ఒళ్ళు నొప్పులు, , లేవలేకపోవడం మరియు ఇతరత్రా శరీరంలోని ముఖ్యమైన అవయాలని ప్రభావితం చేస్తాయ న్నారు. చాలామందికి వీటి వలన క్యాన్సర్ ,మూత్రపిండాల వ్యాధులు, జీర్ణాశయ వ్యాధులు సంభవిస్తాయన్నారు. కావున విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా ఉండాలన్నారు .ఈనాటి విద్యార్థులే రేపటి పౌరులు కావున ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు .డ్రగ్స్ గురించి ఏమైనా సమాచారం అందినట్లయితే 1908 ఫోన్ నెంబర్ కి కాల్ చేయాలన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ డ్రగ్స్ రహిత సమాజం కోసం పాటుపడాలన్నారు. మండల విద్యాధికారి చత్రునాయక్ మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ అవగాహన కలిగి ఉండాలన్నారు. మరియు వాటి బారిన పడకుండా వారు చదువు పట్ల శ్రద్ధ చూపాలన్నారు. ఈనాటి క్రమశిక్షణ మీరు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకోవడానికి దోహదం చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో పి హెచ్ ఎన్ .శారద ,సూపర్వైజర్స్ ఎన్.అంజయ్య గౌడ్, వెంకటరమణ, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## అంబేద్కర్ విగ్రహాలను ధ్వంసం చేసిన దుండగులను తక్షణమే అరెస్టు చేయాలి

**- ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి**

**- తెలంగాణ అంబేద్కర్ సంఘం నాయకుడు చెప్యాల ప్రకాష్**



**భీమదేవరపల్లి జూన్ 24 (నినాదం న్యూస్):** ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలను ధ్వంసం చేసిన వారిని ప్రభుత్వం కఠినమైన శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కమిటీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం.వికారాబాద్ జిల్లా పట్టం పహాడ్, ఖమ్మం జిల్లా కనిగిరి సిరిపురంలో గుర్తుతెలియని దుండగులు విగ్రహాలను ధ్వంసం చేశారు వికారాబాద్ జిల్లా కులచెర్ల మండలం పుట్టపహాడ్ ఖమ్మం జిల్లా వైరా మండలంలో కనిగిరి గ్రామములో అర్ధరాత్రి దాటిన తర్వాత శనివారం రోజున గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు అంబేద్కర్ విగ్రహాలను తల భాగం చేతి భాగాలు దెబ్బతినగా ఒక చెయ్యి విరిగి కింద పడింది అంబేద్కర్ ముక్కుకు నల్ల రంగు పూయడం దుండగులు కళ్లద్దాలను ధ్వంసం చేశారు భారతదేశంలో స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు గడిచిన కులవివక్ష ఇంకా కొనసాగుతూ రోజు రోజు పెరిగిపోవడం ఎస్సీ ఎస్టీ బీసీల పైన దాడులు దౌర్జన్యాలు అత్యాచారాలు భారతదేశ వ్యాప్తంగా జరగడం సిగ్గుచేటు భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ను ప్రపంచ దేశాలు కీర్తిస్తుంటే మనదేశంలో అంబేద్కర్ ను అవమానపరచడం సిగ్గుచేటు మహనీయుల విగ్రహాల కూడలిలో సీసీ కెమెరాలు ఏర్పరుస్తూ మహనీయుల విగ్రహాలను కాపాడాలని డిమాండ్ చేస్తూ విగ్రహాలను ధ్వంసం చేసే వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అట్రాసిటీ కేసు నమోదు చేస్తూ ఇటువంటి పునరావృత్తం కాకుండా ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహనీయుని విగ్రహాలను రక్షించే విధంగా అగంతకులు ధ్వంసం చేస్తున్న వారిపైన కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కమిటీ పక్షాన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నాం.

## అర్హులైన వారు కల్యాణలక్ష్మీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, జూన్ 24 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 డివిజన్ సుభాష్ నగర్ ఉపాధ్యక్షులు దొడ్ల నాగేశ్వర్ రెడ్డి కుమార్తె అనూష కు రూ. 1,00116/- ల కల్యాణ లక్ష్మి పథకంలో మంజూరు చేశారు. మంగళవారం కల్యాణ లక్ష్మి చెక్కును నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు. అనంతరం హన్మంతన్న మాట్లాడుతూ అర్హులైన వారందరూ కల్యాణ లక్ష్మీ పథకాన్ని వినియోగించుకోవాలని, పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి , రాజు చారి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, కోలన్ జీవన్ రెడ్డి, 125 డివిజన్ అధ్యక్షులు ఎండీ లాయక్, గఫ్ఫార్, అజయ్, ప్రశాంత్ రెడ్డి, సోము, అది రెడ్డి పాల్గొన్నారు.

## శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ జన్మదిన వేడుకలు



**కీసర, జూన్ 23, (నినాదం న్యూస్) :** మేడ్చల్ జిల్లా, కీసర మండలం నాగారం మున్సిపల్ ఆర్ ఎల్ నగర్ నాలుగో వార్డులో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో శ్రీ శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా నుండి జూన్ 23 నుండి జూలై 6 వరకు శ్రీ శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ నుండి జన్మదిన వరకు జరగబోయే కార్యక్రమంలో మొదటిరోజు సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర మహిళా మోర్చా పిలుపు మేరకు మేడ్చల్ రూరల్ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు లక్ష్మీ వేణుగోపాల్ ఆధ్వర్యంలో నాగారం మున్సిపాలిటీ ఆర్ ఎల్ నగర్ శ్రీ స్వయంభు అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద అమ్మ పేరు మీద మొక్క నాటే కార్యక్రమం, మొక్కలు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి స్టేట్ సెక్రెటరీ కొల్లి మాధవి, జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనన్న, నాగారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ చంద్రారెడ్డి, జిల్లా సెక్రటరీ శ్యాంసుందర శర్మ, శ్రీనివాస్ గౌడ్, మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సుజాత నాయక్, సంధ్యారెడ్డి సీనియర్ నాయకులు, రవీందర్ రెడ్డి, పోతంశెట్టి, సురేందర్, శ్రీనివాస్, జ్యోతి పాండే శైలజ, విజయలక్ష్మి, శారద, మండల మహిళలు, మహిళ మోర్చా నాయకురాళ్ళు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయటం జరిగింది.